## కొర్వి బాలకృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్





**తెలంగాణ వీణ/తార్నాక:** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గూడూరు గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన స్వరూప -నరసింహ దంపతుల కుమారుడు కొర్వి బాలకృష్ణ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డు పొందడం జరిగింది.ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం లో " ఎన్హెన్సింగ్ సాఫ్ట్ స్కిల్స్ త్రూ లిటరేచర్ అమాంగ్ స్టూడెంట్స్ ఆఫ్ ప్రొఫెషనల్ కోర్సెస్ ఇన్ తెలంగాణ" అనే అంశంపై ప్రో.కొండా నాగేశ్వర్ రావు పర్యవేక్షణలో డాక్టరేట్ లభించింది.బాలకృష్ణ విద్యా ప్రస్తానం,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం పట్ల ఉన్న మక్కువతో ప్రో.కోదండరాం నేతృత్వంలో ఉద్యమ నాయకునిగా ఓయూ జేఏసీ లో చురుగ్గా పాల్గొన్నారు.ఉద్యమ సమయంలో ఏం ఏ ఇంగ్లీష్,ఏం ఏ సైకాలజీ రెండు పీజీ లు ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి, ఏం కామ్, ఎంఈడి లు ఇఫ్లూ యూనివర్సిటీ నుంచి చదివాడు. తెలంగాణ యువత, నిరుద్యోగులు , సామాన్య ప్రజల కోసం అనేక న్యాయ పోరాటాలు కొనసాగించాడు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి నాయకులు, శ్రేయోభిలాషులు, అధ్యాపకులు, టీచర్లు, కుటుంబ సభ్యులు డాక్టరేట్ పట్ల హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## టు వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి..

సిఐ టాటా బాబు..




**తెలంగాణ వీణ...** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు..సిఐ టాటా బాబు మీడియా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిఐ టాటా బాబు మాట్లాడుతూ.2023 సంవత్సరం నుంచి 2025 వరకు దాదాపు 30 మంది రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడం వల్లనే మృతి చెందారు, కాబట్టి ముఖ్యంగా వాహనదారులు ప్రతి ఒక్కరు మద్యం సేవించి వాహనాలు నడపరాదు,అలాగే ప్రత్యేకంగా చౌరస్తాలలో రోడ్లపై ట్రాఫిక్ నిబంధనాలను తప్పకుండా పాటించాలని సిఐ, ఎస్సై ఐజ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,వెహికల్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు తీసుకోవాలని సిఐ అన్నారు.ఈకార్యక్రమంలో అయిజ ఎస్సై శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ లో సైనికుల పాత్ర మరువలేనిది



**తెలంగాణవీణ,మాడుగులపల్లి..** ప్రపంచ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతమొందిస్తేనే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో శాంతి, సామరస్యం నెలకొంటుందని ఎంజేఫ్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు దర్శనం రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఏదేశంలో ఉన్న నష్టం జరుగుతుందే తప్ప లాభం లేదన్నారు. ఉగ్రవాదం నిర్మూలన అంశంలో ప్రపంచంలోని అన్ని దేశాది నేతలు ఏకమై ఉగ్రవాదంను నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు. పహాల్గం లో అమాయక ప్రజలను, పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద మూకలను వదలొద్దని దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వం ను కోరుతున్నారని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ లో విరోచిత దాడులు చేసిన భారత సైన్యం పాత్ర మరువలేనిదని కొనియాడారు. ప్రముత్తంగా ఉండి ఉగ్రవాదులు చేసే దాడులను దీటుగా ఎదుర్కొని దేశ ప్రజలను దేశాన్ని సైనికులు రక్షించాలని కోరారు.

# ఆది వాసీ లపై వేట దేని కోస

### -వనరుల దోపిడీకే ఆపరేషన్ కగార్



**తెలంగాణ వీణ/ఓయూ:** అది పచ్చని అడవి ఎత్తైన కొండలు, నదులు వాగులు వంకలు దట్టమైన ఆడవులు పక్షుల రాగాలు అడవి జంతువుల ఆటలు సెలయేళ్ల చప్పుళ్ళ తో మిళితమైన రేల పాట మువ్వల చప్పుల్ల వలె పకృతి ని కమ్మిన ఆదిమ తెగల జీవన కేంద్రం, అటవీ ఉత్పత్తుల సేకరణ సాంప్రదాయక వేట సాంప్రదాయక ఆహార సేకరణ ఇదే దండకారణ్యం లో అమాయక భూమి పుత్రుల దేశ మూలవాసుల నిరంతర జీవన సక్రియ అటువంటి పచ్చని అడవి తల్లి గర్భం లో నెత్తుటి క్రీడ కొనసాగుతుంది. రేల పాటల బదులు కారు చీకట్లో తుపాకీ తూటాల చప్పుడు ఏరాజ్య హింసలో బాగమో తెలీదుకానీగూడెం మాటున ఇనుప బూట్ల చప్పుడు భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 22 జీవించే హక్కు ను గొంతు పిసికి ఆదివాసీల నెత్తుటి మడుగులో ఆటలాడుతుంది. ఆదివాసీల చేత ఆదివాసీలను చంపించే వికృత క్రీడ నడుస్తుంది మావోయిస్ట్ లు పోలీస్ ల లో ఇరువైపుల ఆదివాసీలు చేరి ఒకరిని ఒకరు చంపుకొని రేల పాట నృత్యం లో సంబరాలు చేసుకోవడం అంత దుర్మార్గపు ఆలోచనలు చూసి ఆదివాసీల అమాయ కత్వం చూసి అడవి తల్లి గర్భం గోసిస్తుంది ఈ పరిస్థితుల్లో అసలు ఆదివాసీల మనుగడ దండకారణ్యం లో ఏమవుతుంది? అసలు ఈ క్రీడలో బలి పశువులు ఎవరు? అనీ తెలిపేది ఈ వ్యాసం ఉద్దేశం, దండకారణ్యం లో జరిగే యుద్ధం మావోయిస్టు వర్సెస్ భారత దేశ రాజ్యాంగ వ్యవస్థకు నడుమ సాగుతుంది సమ సమాజ స్థాపనకు మావో సిద్ధాంతం మాది అని ఒకరు అంటే ప్రజాస్వామ్య రక్షణ రాజ్యాంగ రక్షణ అని ఒకరు అంటారు కానీ ఈ రెండు సిద్ధాంతాలు తెలియని ఆదివాసీలు మాత్రం తమ మనుగడ ను కోల్పోతున్నారు. చైనా లో పుట్టిన మావో ఎవరో తెలియదు మావో సిద్ధాంతం తెలియదు ఇక్కడి ఆదివాసీలకు, డా,బి ఆర్ అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగం 1950 లో అమలులోకి వచ్చింది అని తెలియదు రాజ్యాంగం లో 5,6 షెడ్యూల్ మాకోసం ఉన్నాయి ప్రత్యేకహక్కులు చట్టాలు ఉన్నాయి. అనేది తెలీదు ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు ఈ వ్యవస్థలో మాకున్నాయి అని ఈ 78 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశం లో తెలియదు. వారికి తెలిసిందల్లా కేవలం పకృతి ఆధారిత జీవనం రాజ్యాంగం తెలియని ప్రజలకు రాజ్యాంగం మరియు అభివృద్ధి తెలియ చెప్పే ప్రయత్నం కన్న అక్కడ సైన్యాలను మోహరించి 3 కిలోమీటరు లకు ఒక భారత సైన్య క్యాంపు పెట్టి ఆదివాసీలను ఊచ కోతకో, పక్రియలే కొనసాగుతున్నాయి. 100 మంది దోషులు తప్పించుకున్నపరవాలేదు కానీ ఒక ఒక నిర్దోషికి శిక్షపడవద్దు అనే గొప్ప రాజ్యాంగం మనది, 1947 అర్ధరాత్రి స్వతంత్రం వచ్చాక అందరూ సంబర పడుతుంటే గాంధీ మాత్రం ఈ దేశం లో అర్ధరాత్రి ఒక స్త్రీ నడి రోడ్డు మీద స్వేచగా తిరగ గలిగినపుడే నిజమైన స్వాతంత్ర్యం అన్నాడు కానీ దండకారణ్యం లో 14 సంవత్సరాలు నిండని ఆదివాసీలు తూటాల కింద చచ్చిపోతున్నారు. ఆదివాసీ మహిళలు మైనర్ బాలికలు పట్ట పగలే అత్యాచారాల కు గురి అవుతున్నారు గూడెం వ్యవస్థ గగ్గోలు పెడుతుంది. రేల పాటలు చావు పాటలు అవుతున్నాయి, భూమి పండుగలు తద్దినాలు అయి వెక్కిరిస్తున్నాయి, విత్తనం పండుగ మొతుకుంటుంది. ఇప్పపూల పండుగ బాంబు దాడులతో బెంబి లేతి పోతుంది. ఆదివాసీల దరికీ అభివృద్ధి పంపే బదులు యుద్ధాన్ని పంపింది భారత ప్రభుత్వం ఆ యుద్ధం లో ఆదివాసీలు కకవికలం అయ్యే పరిస్థితి వచ్చింది.ఈ పరిస్థితిని చూస్తే ఒకసారి చరిత్రలోకి తొంగి చూడాల్సి వస్తుంది భారత రామాయణంలో అఖండ భారతదేశాన్ని ఆక్రమించిన ఆర్యులు అత్యధిక వనరులు ఉన్న సంపన్నమైన దక్షిణ భారతదేశపై యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు ప్రస్తుత మధ్య భారత దేశం దండకారణ్యంలో రావణాసురుడనే మూలవాసి రాజుతో తలపడాల్సి వచ్చినప్పుడు ఆర్య రాజు అయిన రాముని సైన్యం రావణాసురుని సుగ్రీవ సైన్యాన్ని లోబర్చుకొని రావణున్ని అంతమొందించిన పరిస్థితులు కనబడతాయి. అంతిమంగా రావణుని పోరాటం ఈ దేశ మూల రాజ్యాన్ని కాపాడటం కానీ ఆర్య రాజు అయిన రాముని లక్ష్యం ఈ రాజ్యంలో ఉన్న ధనం బంగారం వనరులు స్వాధీనం చేసుకోవడం ఆ రాజ్యం పై జెండా ఎగుర వేయటం ఆ ప్రయత్నం లో రాముడు సక్సెస్ అయ్యాడు ఆదివాసి సాహిత్యం లో రావణాసురుడు గోండు రాజు గా మడవి వంశస్తునిగా దండకారణ్యం నుండి శ్రీలంక వరకు పరిపాలన చేసిన చరిత్ర ఉంది.ఆ కోణంలో చూస్తే ఈరోజు దండకారణ్యంలో ఉన్న లెట రైట్ బాక్సైట్ సున్నపురాయి ఇనుప ఖనిజం తదితర వనరులను టాటా బిర్లా ఆదని లకు సామ్రాజ్యవాద దేశాలకు కట్టబెట్టి ఆదివాసీలను బలి పశువులను చేసే కార్యక్రమాలు కోసం నేడు ఆర్య జన్యువు ను కలిగిన బిజెపి పార్టీ అధికారంలో ఉండి అదే వారసత్వాన్ని నేడు మలిదప భారత ప్రజాస్వామ్యం ముసుగులో చేస్తుంది ఆదివాసీల మధ్య చిచ్చులు పెట్టి వారి చేత నే వారిని చంపించి సంపదను దోచుకు పోయే ప్రణాళిక చేస్తుంది నాడు విభీషణుని, ఆదివాసి వానర సుగ్రీవ సైన్యాలను తన వైపుకు మలుసుకున్నట్టుగనేడు సల్వా జుడుం ఆదివాసి బెటాలియన్ పేరిట తుపాకుల నిచ్చి ఆదివాసీల చేత ఆదివాసీలనే ఊచపోత కోయించిన పరిస్థితి, చరిత్ర మారొచ్చు కాలం మారవచ్చు కానీ దండకారణ్యంలో నాడు వనరులకోసమే యుద్ధం జరిగింది నేడు కూడ ఈ ప్రాంత వనరుల దోపిడి కోసం ఆపరేషన్ కగార్ పెరియ పెరిట యుద్ధం జరుగుతుంది నేడు స్వయాన హెూం మంత్రి గారు మావోయిస్టు కీలక నేత యుద్ధ విద్యలో నైపుణ్యడైనా మడవి హిడ్మా ఇంటికి రావడం వారి స్వగ్రామం లో మీటింగ్ పెట్టటం వేలాదిమంది బలగాలతో మోహరించటం ఒక సంకేతాన్ని ఇవ్వటం ఇది మరొక యుద్ధానికి కారణం అవుతుంది. నాటి రాముని పాత్ర ఆర్య జన్యువు కలిగిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పోషిస్తే అదే దండకారణ్యంలో రావణాసుర జన్యువు కలిగిన మడవి హిడ్మా అదే సైన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటం చూస్తే చరిత్ర పునరావృతం అవుతుందనేది అర్థం చేసుకోవలసిన అంశం అంతిమంగా బిజెపి యొక్క లక్ష్యం ఈ దేశాన్ని హిందుస్థాన్ గా మార్చడం అఖండ భారతదేశాన్ని పరిపాలన చేసిన ఆదివాసీల మూలాలను ఈ దేశం లో లేకుండా చేయటం దండకారణ్యంలో ఉన్న వనరులని అభివృద్ధి పేరిట బయటకు తీసి ఈ దేశలోనే అత్యధిక ఆర్థిక శక్తిగా హిందు మత సంస్థలు ఎదిగి భావజాలాన్ని వ్యాప్తి చేయటం ఇన్ని రకాల కుట్రలతో నేడు దండకారణ్యం లో అడ్డుగా ఉన్న ఆదివాసీలను మావోయిజం పేరిట అంతమొందించి వారి కాళ్ళ కింద ఉన్న వనరుల దోపిడీ కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అనేది కూడ గుర్తించవలసిన అవసరం నిజంగా భారత ప్రభుత్వానికి ఆదివాసుల పైన ప్రేమ ఉంటే అంబానీ అదానీ కంపెనీలను కాదు ఆ ప్రాంతంలో అభివృద్ధి పంపండి. భారత రాజ్యాంగ నియమాలను అర్థం చేయించండి, ప్రజాస్వామ్యం యొక్క విధానాలను తెలియ చేయండి విద్య ఉద్యోగం ఉపాధి, సంక్షేమ పథకాలు, పంపండి, 5.6 షెడ్యూల్ లను పరిచయం చేయండి అవేమీ చేయకుండా ఉన్న పళంగా ఎన్ కౌంటర్ లు చేస్తాం అంతు చూస్తాం తుద ముట్టిస్తాం అదే మా కర్తవ్యం అంటే అది ప్రజాస్వామ్యం అనబడదు చరిత్ర లో ఆదివాసీల ఉసురు తాకిన ఏ రాజు ఏ పాలకుడు మనుగడ కొనసాగించినట్టు లేదు ఆది గుర్తించుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఆదివాసీల రక్షణకు ఆలోచన చేయాలి సాగబోయిన, పాపారావు పరిశోధక విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

# నీళ్ల కోసం నిరసన





-

### కాళీ బిందెలతో రోడ్డెక్కిన ఇందిరమ్మ కాలనీ వాసులు

### -20 రోజులుగా లాల్ గడి లో నీటి సమస్య

### -సమయం కావాలంటున్న పంచాయతీ అధికారులు

**తెలంగాణ వీణ,మేడ్చల్ జిల్లా :** వెంటాడుతున్న నీటి కటకట ఇందిరమ్మ కాలనీ వాసులను ఉక్కిరి బిక్కిరి చేసింది. నల్లా నీళ్లు రాక త్యాంకర్లతో నీళ్లు కొనలేక పడుతున్న ఆవేశం కట్టలు తెంచుకుంది. కదం తొక్కిన ఇందిరమ్మ కాలనీ వాసులు కాళీ బిందెలతో రోడ్డెక్కారు. ఈపనికి మాలిన ప్రభుత్వం పాడుగాను అంటు నినాదలు చేస్తూ తీవ్రస్తాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ ప్రజలది దీన పరిస్థితి. గత 20 రోజులుగా మంచి( నల్లా) నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులను ఎదురకొంటున్న కాలనీ వాసులు గురువారం కదం తొక్కారు. కాళీ బిందెలతో గ్రామ పంచాయతీ ముందు నిరసన చేపట్టారు. ప్రభుత్వం, అధికారుల పాలనపై తీవ్రస్తాయి లో ద్వాజామెతారు. ఏ గ్రామంలో లేని నీటి సమస్య లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోనే ఎందుకు వస్తుందని గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డిని గ్రామస్తులు నిలదీశారు. మిషిన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ గ్రామంలో నీటి సమస్య తలెత్తుతుందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుండి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల కాలనీకి నీటి సమస్య ఉందన్నారు. దాదాపు 20 రోజులగా నీళ్ల సమస్య ఉందనన్నారు. నీటి సమస్యను వివరిస్తే రోజుకో త్యాంకర్ కాలనీ మొత్తానికి పంపి చేతులు దులుపు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు, ట్యాక్సులు కట్టకపోతే నల్లా కనెక్షన్ లు కట్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తారని, నెల రోజుల నుండి నీరు సరిగా రావడం లేదని ఫిర్యాదు చేస్తే పట్టించుకునే వారే లేరని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. తమకు నీటి సమస్య పరిష్కరించకుంటే ఎంతదూరమైన పోయి ధర్నా చేస్తామని హెచ్చరించారు. నిరసన విషయం తెలుకుని వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి రావాల్సిన నీళ్లు సరిగా రావడం లేదని, వచ్చిన నీళ్లనే సర్దుబాటు చేస్తున్నామని హామీ ఇవ్వడం నిరసన విరమించారు.

